THE INTERNATIONAL ASSOCIATION OF LIONS CLUBS

DISTRICT 316D 2021-22 DG THEME

We Serve

to Involve Evolve

## I — Image building activities

ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, వంద సంవత్సరాల చరిత్ర కలిగిన లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, భాషలకు, మతాలకు, ప్రాంతీయతలకు అతీతంగా ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకున్నది. లయన్స్ సభ్యునిగా సమాజంలో మన నడవడిక మరియు క్లబ్స్ ద్వారా మనం చేసే సేవా కార్యక్రమాలు మన లయన్స్ బ్రాండ్ ఇమేజ్ ను పెంపొందించే విధంగా ఉండాలి.

## N — No hunger sleeps

నేటి ఆధునిక సమాజంలో కూడా కనీస అవసరాలకు నోచుకోని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. రోజూ కొన్ని కోట్ల మంది ఆకలి నిద్రలు గడుపుతున్నారనేది చేదు వాస్తవం. ఆహార వృధాని తగ్గించే ప్రయత్నంచేస్తూ, అన్నార్తుల ఆకలి తీర్చడానికి లయన్స్ క్లబ్స్ ద్వారా మనవంతు కృషి చేద్దాం.

## V — Vision care activities

అంధత్వ నిర్మూలనలో లయన్స్ యోధాను యోధులుగా కృషి చేయాలని హెలెన్ కెల్లర్ ఇచ్చిన పిలుపు మేరకు గత వంద సంవత్సరాల నుండి మన లయన్స్ క్లబ్స్ అనేక కంటి ఆసుపత్రులను స్థాపించి వాటిద్వారా అందించిన సేవలు మనకు ఎంతో గర్వకారణం. నేత్ర దానాన్ని ప్రోత్సహిస్తూ అంధత్వ నిర్మూలన యజ్ఞాన్ని ఇంకా ముందుకు తీసుకు వెళదాం.

## O — Old age support activities

ఉద్యోగ అవకాశాలను వెతుక్కుంటూ యువత ఖండాంతరాలకు వెళుతున్న పరిస్థితులు ఒక వైపు, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ నుండి సూక్ష్మ కుటుంబాలకు అలవాటు పడుతున్న పరిస్థితులు మరొకవైపు. వృద్ధాప్యంలోనున్న తల్లి దండ్రులకు మానసిక స్థైర్యాన్ని అందిస్తూ వారికి ఆరోగ్యపరంగాకానీ, ఆర్థిక పరంగాకానీ అవసరమైన సహాయ సహకారాలను మన లయన్స్ క్లబ్స్ ద్వారా అందిద్దాం.

## L — Leadership activities

చక్కటి నాయకత్వంతో అన్ని రంగాలలో సత్ఫలితాలను సాధించవచ్చు. లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సభ్యుల నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నది. జిల్లా స్థాయిలో మరియు మల్టిపుల్ స్థాయిలలో నిర్వహించబడు వివిధ నాయకత్వ శిక్షణ తరగతులలో లయన్స్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఉత్తమ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం.

## V — Vital health care activities

మధుమేహం మరియు కేన్సర్ ఇవి రెండూ నేటి సమాజాన్ని అత్యధిక సంఖ్యలో ఇబ్బంది పెడుతున్న విషయాలు. మన లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వీటిపై అవగాహన, నివారణ మరియు చికిత్సలకు సంబంధించిన కార్యక్రమాలను చేపట్ట వలసినదిగా పిలుపునిస్తోంది.

## E — Environment protection

మనకు తెలిసినంత వరకు జీవానికి కావలసిన అన్ని సహజవనరులతో ఏర్పడిన ఏకైక గ్రహం భూమి. అవగాహనా రాహిత్యంతో, ధనాపేక్షతో మనం చేసే ప్రకృతి వినాశక చర్యలవలన పర్యావరణం దెబ్బతిని భూమి కూడా నివాసయోగ్యం కాని గ్రహంగా మారే ప్రమాదం వుంది. పర్యావరణ పరిరక్షణకు అవగాహన కల్పిస్తూ, చెట్లు పెంచడం ద్వారా మన భూమిని కాపాడుకుందాం.

## T — Team work

లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, ప్రపంచంలో అత్యుత్తమ సేవా సంస్థగా వుండాలన్న మన లక్ష్యం దిశగా అందరం కలిసి పనిచేద్దాం. మన ఆలోచనలను, జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని తోటి సభ్యులతో పంచుకుంటూ సమిష్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధిద్దాం.

## O — Our contribution to LCIF can change lives

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వెంటనే స్పందించి తగిన సహాయం చేస్తోంది లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (LCIF). మధుమేహం, కాన్సర్, అంధత్వం, అంగవైకల్యం, పర్యావరణం వంటి పలు సమస్యలపై పోరాడడమేకాక యువతను తీర్చిదిద్దే పలుకార్యక్రమాలు చేపడుతోంది లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్.  LCIF కి మనం అందించే ప్రతి రూపాయి ప్రపంచ మానవాళికి, మానవతా దృక్పదంతో మనం చేసే సహాయంగా గర్వపడాలి.

## E — Empowerment of women

స్త్రీ స్వశక్తీకరణ ద్వారా కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధిని సాధిస్తాయి. స్త్రీల యొక్క విద్య, ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి లయన్స్ క్లబ్స్ ద్వారా చేయూతనిద్దాం.

## V — Vocational activities

యువతకు, మహిళలకు వృత్తి విద్యలో మరియు సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ నిప్పించి తగిన వనరులు కల్పించడం ద్వారా వారి స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుద్దాం.

## O — Observe all calendar of events

లయనిస్టిక్ క్యాలెండర్ లో మనం నిర్దేశించుకున్న విధంగా అన్ని క్యాలండర్ ఆఫ్ ఈవెంట్స్ ని నిర్వహించి మన క్లబ్ లను ఉత్తమ స్థానంలో నిలుపుదాం.

## L — Leo clubs promotion

నేటి బాలలే రేపటి పౌరులు. లియో క్లబ్ ల ద్వారా యుక్త వయసు నుండే సేవ, స్నేహం, నాయకత్వ లక్షణాలు అలవరచు కొనునట్లు వారిని ప్రోత్సహిద్దాం.

## V — Veterinary activities

మూగ జీవాల పట్ల ప్రేమగా ఉంటూ వాటికి మన లయన్స్ క్లబ్స్ ద్వారా తగిన సహకారం అందిద్దాం.

## E — Each one reach one

మన పరిచయస్తులలోగానీ, బంధు మిత్రులలోగానీ సేవా దృక్పధం కలిగిన వారిని, భిన్న నైపుణ్యాలు గల వారిని గుర్తించి, మన సేవా కార్యక్రమాలలో భాగస్వాములను చేసి వారికి లయన్స్ క్లబ్స్ పట్ల ఆసక్తిని కల్పించి మన క్లబ్ సభ్యునిగా ఆహ్వానించుకుందాం తద్వారా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా సామ్రాజ్య విస్తరణలో మన వంతు సహకారం అందిద్దాం.

Slogan : We Serve

Theme: Involve to Evolve